# రాధ

కథ
శ్రీ మర్ల అప్పారావు

ఆమె ఒక సౌందర్యపు రాశి. ముత్యాల కుప్ప. వరహాలపోగు. అందాల దొంతర. విద్యల కూర్పు. సంగీత కోకిల. నిండు యవ్వనమున మేలిమి బంగారు ఛ్ఛాయగల, నిగనిగలాడుతున్న శరీరము గల్గిన పదునెనిమిదేండ్ల ప్రాయపు పడుచు. ఆమె తండ్రి గొప్ప ధనవంతుడు. చిదిమిన పాల్గారు, చెక్కులు గల్గిన పూబోణి. ఆమె ఎంత మనోనిష్ఠ గల్గినవానినైన ఆకర్షించ గల అప్సరస. ఒక తేనెటీగ చేతనైన స్పర్శింపబడని అనాఘ్రాత పుష్పము.

కాని ఏమిలాభము? ఆమె విరహిణి. వితంతువు. ఆమె వితంతు వనడానికి నాకే బాధ కలుగుతుంది. నిజంగా స్వర్గలోకంలో నరకబాధ లనుభవించుచుండినట్లుగా, యౌవన ప్రారంభముననే—తీర్పబడని విరహబాధకు గురి అయింది. ఎడారులలోని వెన్నెలవలె ఆమె యవ్వనము వ్యర్థమయింది. ఆమె అవస్థను చూచువారెవరు? చూచి జాలిపడే వారెవరు? ఆమె సంఘపు నమ్మకాలనే కొన్ని త్రాళ్ళచే కట్టుబడివుంది. ఆ నిగనిగలాడే, అప్పుడే అంకురించుచున్న యౌవనము—అల్లాగ వ్యర్థమవవలసిందే? కూపంలోనున్న కప్ప మాదిరి, నూతిలోనే పుట్టి అక్కడే పెరిగి అక్కడే చనిపోయే మండూకము వలె, ఆమె యొక్క ఆశలు, వాంఛలు, ఆమెలోనే పుట్టి, ఆమె హృదయంలోనే పెరిగి, ఆమె హృదయంలో అంతరించవలసిందే! ఇదంతా ఎంచాత? ఈ భయం అంతా ఎంచేత?—సంఘం—లోకం ఈ రెండే ముఖ్యం.

పాడు సంఘం—పాడులోకం. మంచీ—చెడ్డా లేదు. ఒక వృద్ధుడు, రెండు మూడు మారులు భార్యా వియోగుడైనను—మూడో పెళ్లి, నాల్గోపెళ్లి—వయస్సుతో నిమిత్తం లేకుండా చేసుకోడానికి సంఘం—లోకం అంగీకరిస్తుందా! ఇంకా యౌవనముకూడా సరిగా అంకురించని పదునెనిమిదేండ్ల ప్రాయపు పడుచు, శారీరాత్మకమైన వాంఛలు, సుఖం తీరని పడుచు, ఒకసారి భర్తృ వియోగురాలైన సందర్భంలో, మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి సంఘం—లోకం అంగీకరించదు-యిది యీ సంఘానికి లోకానికి న్యాయమా?

రాత్రి పదయింది. రాధ తన గదిలో ఒంటరిగా పడుక్కుంది. నిద్రపట్టలేదు. లేచింది. కిటికీలోంచి బయటకు చూసింది. నిశ్శబ్దంగా, నిర్మలంగావుంది. మళ్లీ మంచం మీద పడుక్కుంది. నిద్రపోవడానికి ప్రయ

క్షీణించింది. లాభం లేకపోయింది. తన వక్షస్థలం కేసి చూసి వెక్కి వెక్కి ఏడ్చింది—తన చెక్కులను తడుముకుంటూ—విచారించింది—పురుషస్పర్శ ఎరుగవని. ప్రక్క గదులోకి తొంగి చూసింది. తన అన్న సతీశు, వదిన లలిత, యిద్దరూ కలసి నిద్రాదేవి జోలపాటలతో స్వర్గానందం అనుభవిస్తున్నారు. ఈ పక్క గదులో తల్లి తండ్రులు-అంటే-ఒక్కసారి రాధకు నిరాశ, నిస్పృహ, కామోద్రేకం, అసూయ, ఒక్కసారి పుట్టాయి. నేనెందుకీ ప్రపంచంలో పుట్టాను. ఏమైనా సరే మరునాడు తండ్రిని అడుగదామనుకొంది తన వివాహాన్నిగురించి నేను లలితవంటి దాన్ని కానా! ప్రపంచంలో ఐహిక సుఖం అనుభవించడానికి నా కర్హత లేదా! ఏం? నేనేం ద్రోహం చేసాను? చనిపోయే భర్తకు ముడిపెట్టడం—నా తల్లితండ్రులది తప్పు కాని—నా తప్పు కాదు. వారు చేసిన తప్పుకు—నేనా శిక్ష ననుభవించడం! ఇహలోకంలో లేనిసుఖం పరలోకంలో వస్తుందా-రాదు. రేపు నాన్నగార్ని నా వివాహం మాట తప్పకుండా అడిగితీరుతా-అని అప్పటిమట్టుకు చాలా క్రుంగిపోయి —ఉద్రేకంతో అనుకుని కళ్లు మూసింది. నిద్రపట్టిందో లేదో ఆ రాత్రి తెలీదు కాని నాకు, భళ్ళుమని తెల్లవారింది.

"నాన్నగారూ" అంది వాంఛాపూరితమైన కంఠంతో.

"ఏం" అన్నాడు రమణయ్యగారు.

"............"

"ఏం అమ్మాయి"

"నా వొంట్లో బాగులేదండీ" అంది నిజ సంగతి తెల్పడానికి సాహసించక.

"డాక్టర్ని తీసుకొస్తా" అని వెళ్ళిపోయాడు.

రాధ మనోవ్యాధి యెక్కువయి. మంచం ఎక్కింది. వైద్యుడు ప్రతీరోజు వచ్చి—మందిచ్చి మామూలుగా వెళ్ళిపోతున్నాడు.

అప్పుడే నెల రోజులయింది రాధ మంచాన్నాశ్రయించి. శారీరాత్మకమైన రోగం వుంటే కదా నివారించడానికి సగం కృశించిపోయింది. ఆవేళ వచ్చినప్పుడడిగేడు రమణయ్య డాక్టర్ని.

"శరీరంలో జబ్బేం తగ్గినట్లు కనబడదేం డాక్టరు గారూ?"

"శారీరాత్మకమైన రోగం ఏం కనిపించడం లేదండీ-మనోబాధ యేమైనా ప్రబలంగా వుందేమో."

"అడగతగ్గ విషయమే అది."

తన మనసులో వుండే భావం వెల్లడించింది రాధ రమణయ్యతో ఒంటరిగా వున్నప్పుడు. అసలే ఛాందసుడు మునోప్కపి ఏకైక కూతురుగదా అను బెంగలేదు. 'పరువు మర్యాదా అక్కర లేదా!

రేపొద్దున్న నలుగురిలో బతకాలా' అని తిట్టిపోసాడు.

రాత్రి నిశ్శబ్దంగావుంది. చంటిపిల్లల తల్లులు, నిశాచరులు, రోగులు, రోగుల్ని కనిపెట్టి కూర్చున్నవారు, క్రొత్తగా కాపరానికి వచ్చిన యువతీయువకులు—ఏదో ఇటువంటి రకాలు తప్ప, తదితరులు నిద్రాదేవి వశంలోనున్నారు. రాధకి నిద్రపట్ట లేదు. ఇటువంటి బ్రతుకు బ్రతికేకంటే చావే మేలు అనుకుంది. తక్షణం లేచింది. ఆత్మహత్యా పరికరా లేమీ కనపడలేదు. తన చీరకొంగు తప్ప గత్యంతరం లేకపోయింది. దానితో ఆ పని అంతా పూర్తి చేసుకొంది.

ఉదయం ఎనిమిదయింది. రోజూ ఆరు గంటలకే లేచి, లేపే రాధ ఇంకా పలుకుజాడేమీ కనబడ లేదేం అనుకుంది. తల్లి రాధమ్మా, తలుపు తీసి చూసింది. దగ్గరిసా వెళ్ళింది మెడనున్న చీరకొంగు బిగించివుండడం చూసి హడిలిపోయింది.

"రాధా-రాధా" అని బోరుమంది.

"ఇంకెక్కడి రాధా".


అనురాగసుధ

దంపతుల సుఖజీవనానికి గొప్పమందు. బలము లేకపోవుటవల్ల దాంపత్యసౌఖ్యానికి దూరమైన వారికి కూడా అతిశీఘ్రముగా ఆనంద జీవనము అలవడజేయగలది అనురాగసుధ. అనురాగసుధ సేవించిన అరగంటలో ఎటువంటివారైనా నిండు యవ్వనమును అనుభవిస్తారు. స్త్రీకి తృప్తి, పురుషునికి ఆనందము కలుగుట తథ్యము. అనురాగ ప్రేమ జీవనాలకు యీ ఔషధము పెట్టినదిపేరు.

60 డోసులకు రు. 4-12-0.
30 డోసులకు రు. 2-14-0.

శాంపిలుకు రు. 1-8-0 పంపిన పంపబడును.

వి. పి. చార్జి 12 అణాలు.

20 రోజులకు 7 పౌనుల బరువు!

మీ "శక్తిమయి 20 రోజుల మందుతిని 7 పౌన్లు బరువు అధికమయాను. ఇంకో 20 రోజుల మందు వి. పి. గ పంపించ ప్రార్థన.

—జానకిరాం (నాగపట్నం.)

శక్తిమయి

శక్తిమయి బలము - ఆరోగ్యము - యవ్వనం యివ్వడంలో దీనికిమించిన మందు లేదు. నేడే పరీక్షించండి.

20 రోజులమందు రూ. 3-0-0
40 రోజులకు రూ. 5-0-0
60 రోజులకు రూ. 7-0-0

వి. పి. చార్జి 12 అణాలు.

సూరజ్ ఫార్మసీ
వాషర్మన్‌పేట....మద్రాస్.